తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
22 అక్టోబర్ 2025
సంపుటి 64
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## అజ్ఞాతం వీడండి.. అభివృద్ధిలో భాగం కండి..

### మావోయిస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా
- సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానమని కితాబు
- తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) : వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిని పరిరక్షిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధి నిర్వహణలో .....

2




## రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్

### - డీజీపీకి నోటీసులు

- నివేదికను సమర్పించాలని డీజీపీకి కీలక ఆదేశాలు
- నవంబర్ 24వ తేదీ లోగా నివేదిక అందించాలని డీజీపీకీ ఆదేశం
- ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ చనిపోయినట్లు ప్రకటించిన డీజీపీ

తరంగాలు న్యూస్ / డెస్క్(అక్టోబర్ 21) : నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకీ ఆదేశాలు జారీ చేసింది. నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు. రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది. అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. గాయపడిన రియాజ్‌ను పోలీసులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఓ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కుని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ మరణించాడు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు..

- మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు ముగిసిన నామినేషన్ గడువు
- గేటు లోపల ఉన్న వారికి నామినేషన్ వేయడానికి అవకాశం
- బరిలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) :

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు నేటితో ముగిసింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలు చేయడానికి ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉండగా, ఆ సమయానికి గేటు లోపల ఉన్నవారికి నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటి నుంచి నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

### - బండి సంజయ్ హామీ

- కాంగ్రెస్ సర్కారు కూల్చిన పెద్దమ్మ గుడిని తిరిగి నిర్మిస్తామన్న బండి సంజయ్
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయని ఆరోపణ
- ఒకరిపై కోపంతో మరొకరికి ఓటు వేస్తే మళ్లీ మోసపోతారని హెచ్చరిక



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీ ‿ వ ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

## మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?

### - కాంగ్రెస్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు

- కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు
- కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అని ప్రశ్నించిన కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సవాల్

వివరాలు 2 లో..



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

### బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల...

- 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసిన బీఆర్ఎస్
- జాబితాలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పేర్లు
- 40 మందికి వాహన అనుమతి పాస్‌లు మంజూరు



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం కోసం బీఆర్ఎస్ పార్టీ 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆమోదం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ చేసిన ప్రతిపాదన మేరకు ఈ 40 మందికి వాహన అనుమతి పాస్‌లను మంజూరు చేశారు.

స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో...

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, దాసోజు శ్రవణ్, ఎం. కృష్ణారావు, వివేకానంద్ గౌడ్, సుధీర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, పద్మా దేవేందర్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, ముఠా గోపాల్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, శంభిపూర్ రాజు, కాలేరు వెంకటేశం, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, చామకూర మల్లారెడ్డి, మదుసూధన్, కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మారెడ్డి, ఎల్. రమణ, మర్రి రాజశేఖర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, చింతా ప్రభాకర్, షకీర్ అమీర్ మొహమ్మద్, తక్కెల్లపల్లి రవీందర్ రావు, షేక్ అబ్దుల్లా సోహైల్.

# అజ్ఞాతం వీడండి.. అభివృద్ధిలో భాగం కండి
















“అమరులువారు” పుస్తకాన్ని ఆవిష్కరించారు.

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇటీవలి కాలంలో కొందరు కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూ మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. “పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చినా వెనకడుగు వేయరు. నెత్తురు చిందుతున్నా మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేశాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు 2 కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు. 3 రోజుల కింద నిజామాబాద్ లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. 1 కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ సంక్షేమం నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అలాగే, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్‌ను అనుసరించాలి..” అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఆయా విభాగాలకు చెందిన ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పోలీసు సురక్ష రూపొందించిన

# సద్గురుపై ఆ కంటెంట్ తొలగించండి

## - గూగుల్ కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం



**తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) :** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు సంబంధించి యూట్యూబ్‌లో ప్రచారవ-ఎవుతున్న నకిలీ, కృత్రిమ మేధ (ఏఐ)తో మార్ఫింగ్ చేసిన వీడియోలను వెంటనే గుర్తించి తొలగించాలని ఢిల్లీ హైకోర్టు గూగుల్‌ను ఆదేశించింది. సద్గురు ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న ఈ కంటెంట్‌ను అడ్డుకోవడానికి అందుబాటులో ఉన్న సాంకేతిక సాధనాలన్నింటినీ ఉపయోగించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈశా ఫౌండేషన్, సద్గురు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, సద్గురును అరెస్ట్ చేశారంటూ సృష్టించిన ఒక ఫేక్ వీడియోతో సహా మోసపూరిత యాడ్స్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇలాంటి తప్పుడు కంటెంట్ పునరావృతం కాకుండా ఒక శాశ్వత యంత్రాంగాన్ని రూపొందించడానికి ఈశా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయాలని గూగుల్‌కు సూచించింది. ఇలాంటి ఉల్లంఘనల గురించి ఈశా ఫౌండేషన్ ప్రతిసారీ ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా, గూగుల్ తన టెక్నాలజీని ఉపయోగించి వాటంతట అవే గుర్తించి తొలగించాలని 2021 ఐటీ నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. ఈ విషయంలో ఏవైనా సాంకేతిక పరిమితులు ఉంటే అఫిడవిట్ దాఖలు చేయవచ్చని గూగుల్‌కు తెలిపింది. గతంలో మే 30న కూడా హైకోర్టు ఇలాంటి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సద్గురుపై తప్పుడు ప్రచారం ఆగలేదని, పైగా మరింత పెరిగిందని ఈశా ఫౌండేషన్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సద్గురు అరెస్ట్ అయ్యారనే తప్పుడు వార్తలతో వేలాది మంది ప్రజలు గందరగోళానికి గురై తమను సంప్రదిస్తున్నారని ఫౌండేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన గూగుల్ తరపు న్యాయవాది, తమ దృష్టికి వచ్చిన లింకులను తొలగిస్తున్నామని, ఈ సమస్య పరిష్కారానికి ఈశా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఆర్థిక మోసాలకు పాల్పడటానికి, సబ్‌స్క్రయిబర్లను పెంచుకోవడానికి కొందరు వ్యక్తులు సద్గురు ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి వాడుతున్నారని ఈశా ఫౌండేషన్ ఆరోపించింది. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, యూట్యూబ్‌లో కనిపించే నకిలీ యాడ్స్ లేదా వీడియోలను ‘స్కామ్’ లేదా ‘తప్పుదోవ పట్టించేవి’గా ఫ్లాగ్ చేసి రిపోర్ట్ చేయాలని కోరింది.

# మళ్లీ చుక్కలనంటిన బంగారం ధర... ఒక్కరోజే రూ.3 వేలు పెరిగింది!



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 21) : బంగారం ధరలు మళ్లీ ఆకాశాన్నంటాయి. మంగళవారం ఒక్కరోజే తులం పసిడిపై ఏకంగా రూ.3,000 వరకు పెరిగి, కొనుగోలు దారులకు భారీ షాక్ ఇచ్చింది. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.34 లక్షల మార్కును దాటేసింది. బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెట్టడంతో పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో కొనుగోలు చేయాలనుకునే వారిలో ఆందోళన మొదలైంది.

హైదరాబాద్ బులియన్ మార్కెట్ వివరాల ప్రకారం, సోమవారం రూ.1,31,600గా ఉన్న 24 క్యారెట్ల పసిడి ధర, మంగళవారం నాటికి రూ.1,34,500కి చేరింది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా తులంపై రూ.1,21,000 పలుకుతోంది. ఇక వెండి ధరలోనూ భారీ పెరుగుదల కనిపించింది. సోమవారం కేజీ వెండి రూ.1,67,300 ఉండగా, మంగళవారం రూ.4,000కు పైగా పెరిగి రూ.1,71,200 వద్ద స్థిరపడింది.

**ధరల పెరుగుదలకు కారణాలేంటి?**

ఈ ధరల పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా వాణిజ్య విధానాలు, డాలర్ విలువ క్షీణించడం వంటి కారణాలతో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీనికి తోడు చైనా, భారత్ వంటి దేశాల కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున పసిడిని నిల్వ చేస్తుండటం కూడా డిమాండ్‌ను, తద్వారా ధరలను పెంచుతోందని వారు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లకు చేరడమే దీనికి నిదర్శనమని చెబుతున్నారు. దేశీయంగా త్వరలో ప్రారంభం కానున్న పెళ్లిళ్ల సీజన్ కారణంగా బంగారానికి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ధరలు మరింతగా పెరగవచ్చని, కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు మార్కెట్ పోకడలను గమనించి నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?

## - కాంగ్రెస్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ ఎమ్మెల్యే పేరును కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అంటే ‘ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ’ కాదని, అది ‘ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ’ అని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని బస్తీ దవాఖానాను సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు ఉండటాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. “కాంగ్రెస్ పార్టీకి నీతి, రీతి ఏమైనా ఉన్నాయా?” అని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రలోభపెట్టి చేర్చుకుందని, ఇది అవినీతి కాదా అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పీకర్ వద్ద ఒకలా, బయట మరోలా మాట్లాడుతున్నారని, అసలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితిలో వారున్నారని విమర్శించారు. దమ్ముంటే వారంతా తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికలను ఎదుర్కోవాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

ఇదే సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపై పోరాడేందుకు బీఆర్ఎస్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య నేతృత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతకు ఆనంద్ సభ్యులుగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, అక్కడి సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. అలాగే, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- అగ్రవర్ణాల కుట్రలో భాగంగానే పూలే విగ్రహంపై దాడి
- దీని వెనుక ఉన్న దోషులను ఎంతటి వారైనా వదలోద్దు
- వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



తరంగాలు, వరంగల్(అక్టోబర్ 21) : పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉర్సు కరీమాబాద్ సెంటర్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆదివారం రాత్రి కొంతమంది దుండగలు ధ్వంసం చేయగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు సోమవారం ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్బంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప త్యాగశీలైనటువంటి జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగలు విధ్వంసం చేయడం బాధాకరమని, బీసీ ఉద్యమం ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులే వెనుక ఉండి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తులను గుర్తించి పోలీస్ లు కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే కొత్త పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీసీ జేఏసీ ఉపేక్షించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, జేఏసీ సభ్యులు కురుమిళ్ల శ్రీనివాస్ గౌడ్, చాగంటి రమేష్, సమ్మయ్య, పూజారి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఉర్సు దర్గా ఆటో స్టాండ్ వద్ద పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

## - విచారణ చేపడుతున్న మిల్స్ కాలనీ పోలీసులు





వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21, (తరంగాలు) : మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి బొమ్మల అంబేద్కర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ దర్గా ఆటో స్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మరియు భారతీయ బౌద్ధ మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే 19వ శతాబ్దానికి చెందిన ఒక మహారాష్ట్ర సామాజిక సంస్కర్త సంఘసంస్కర్త ఆలోచనపరుడు,సామాజిక కార్యకర్త అతను మహిళా హక్కులకు అంటరానితనం నిర్మూలన కుల వ్యవస్థ నిర్మూలన విద్యా రంగంలో ముఖ్యంగా మహిళల సాధికారత కోసం కృషి చేశారా ఆయనను 1888లో మహాత్మాభివృద్ధి తో సత్కరించారు అతని భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారు.భారతదేశంలో మహిళా విద్యాలకు మార్గదర్శకులుగా నిలిచారు అలాంటి గొప్ప సంఘసంస్కర్త విగ్రహాన్ని కూల్చడం ఎంతో బాధాకరం అని అలాంటి సంఘటనకు పాలు పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని వెంటనే ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మరియు భారతీయ బౌద్ధ మహాసభ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బొమ్మల్ల అంబేద్కర్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







నల్గొండ ఆర్సి, అక్టోబర్ 21, తరంగాలు : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై అమర వీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో పుష్పగుచ్చాలతో నివాళలర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవలు లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ,ఇప్పటి వరకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వహణలో ఎంతో మంది అమారులవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారని తెలిపారు.ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.

ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21st (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, అడిషనల్ ఎస్పి రమేష్, యస్.బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము,మహా లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్,చంద్ర శేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, హరిబాబు,సూరప్ప నాయుడు,నరసింహ ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్







వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యండి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.











# ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిలువేరు విరాళం

- **మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్**
- **దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్**
- **మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం**

**- ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్**





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిరువేరు విరాళం అందజేశారు. కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా, ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మామూలుగా ఆలయాల ను హిందువులు మాత్రమే నిర్మిస్తార ని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లిం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న, నాంచారి శ్రీను, ఈసాల లక్ష్మయ్య, కొండ బత్తుల నరేష్, దేవరపు వెంకన్న,తాటి ఉపేందర్, ముత్యం వెంకన్న బొమ్మెర మల్లయ్య, షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్, షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్, కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి యువజన సంఘాలను పటిష్టపరచాలి

**- తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య**





వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21, (తరంగాలు) : తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య హాజరై మాట్లాడుతూ గ్రామ-స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాలను పటిష్టపరిచాలని సంఘాల్లో సభ్యులను సభ్యత్వం ద్వారా చేర్చుకుని గ్రామ,మండల,జిల్లా స్థాయి సభ్యులను ముఖ్యపాత్ర పోషించే విధంగా తయారు చేయాలని, మన సంఘం 1977 వ సంవత్సరంలో 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ తో గుర్తింపబడి ఆమోదించబడినదని, తెలంగాణ రాష్ట్రం లో ఈ నెంబర్ పై వేరే సంఘాలకు హక్కు లేదని, ఏ సంఘాలైనా ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ వాడినట్లయితే చట్టపరంగా చర్యలకు బాధ్యులవుతారని, సంఘ కార్యకర్తలకు చైతన్య సదస్సులు ఏర్పాటు చేయాలని,అదే స్ఫూర్తితో సంఘాలను పటిష్టం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు, సంఘ మనుగడకు దోహదపడాలన్నారు. ఈ దేశానికి దిశా, నిర్దేశం, దిక్సూచి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి, ప్రజా చైతన్యం కలిగించాలని, మహనీయుల ఆలోచనల ను ముందుకు తీసుకుపోవాలని, సమన్వయంతో పనిచేయాలని సంఘ నిర్మాణంలో జిల్లా శాఖలదే ముఖ్యపాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పట్ల వీరన్న, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మల్లిగారి హరి ప్రసాద్, హనుమకొండ జిల్లా ట్రెజరర్ కలకోట్ల ప్రతాప్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని అంబేద్కర్ యవజన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి





మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపియస్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు.ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191-మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5-మంది ఉన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ: సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్యేశించి మాట్లాడుతూ వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ.. పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# తెలంగాణ రైజింగ్ -2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ ప్రతినిధి, 21 అక్టోబర్, తరంగాలు : తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047" సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.

# కేజీబీవిలో బోధ నేతల సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ**



చెన్నారావుపేట, అక్టోబర్ 21, తరంగాలు చెన్నారావుపేట మండలం లోని కేజీబీవి పాఠశాల లో హెడ్ కుక్ ఒక్క పోస్టు మరియు మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు అసిస్టెంట్ కుక్ రెండు పోస్టులకు అర్హులు అయిన వారు దరఖాస్తులు చేసుకోగలరని ఎం.ఈ. ఓ తెలిపారు.కేజీబీవి పాఠశాల లో ఒక్క హెడ్ కుక్ పోస్టుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలి.అలాగే మోడల్ స్కూల్ అమీనాబాద్ పాఠశాల యందు గల అసిస్టెంట్ కుక్ పోస్టులకు (రెండు) ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి. పై పోస్టులకు అప్లై చేసే వారు తప్పకుండా స్థానిక మండలం వారు అయి ఉండాలి.అలాగే వారు 18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉండాలి.మహిళలు మాత్రమే అప్లై చేయాలి.వంటలో అనుభవం కల్గి ఉండాలి .ఈ పోస్టులకు దరఖాస్తులు చివరి తేది 25 అక్టోబర్ 2025.ఇట్టి దరఖాస్తులకు స్టడీ సర్టిఫికెట్లు , ఆధార్ కార్డు,పాస్ ఫోటో తదితర సర్టిఫికెట్ లను అటాచ్ చేయగలరు. హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తులను కేజీబీవి పాఠశాల యందు అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ను మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- **జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్**
- **ఈనెల 25 తో ముగియనున్న సర్వే**




మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కొండమ్మ మృతిపట్ల బీజేపీ నాయకుల నివాళి



పాలేరు ఆర్సీ, 21 అక్టోబర్, (తరంగాలు) కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ స్వాతి భర్త, పాత్రికేయులు( ప్రజాకలం) రమేష్ తల్లి కొండమ్మ సోమవారం అనారోగ్య కారణంతో మ-రణించగా, మంగళవారం బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి. కొండమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబసభ్యులను పరామర్శించి, భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరారు. ఇలాంటి సమ-యంలో గుండె నిబ్బరంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత నేతాజీ బాటలో నడవాలి

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు**





మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : 82వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివస్ వేడుకలను మంగళవారం రోజున నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి వివేక్ ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీ శంతన్ రామరాజు హాజరై ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-%1943 అక్టోబర్ 21న నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సింగపూర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని జర్మనీ, జపాన్ సహా దాదాపు పది దేశాలు అధికారికంగా గుర్తించాయి. ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో గర్వించదగిన ఘట్టం.నేతాజీ బ్రిటిష్ వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం సాధించాలంటే యుద్ధమే మార్గమని నమ్మిన వ్యక్తి. ఆయన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలతో మైత్రి కుదుర్చుకొని భారత స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా కృషి చేశారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అయితే, నేటి యువతలో కొంతమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. నేతాజీ కన్న కలలను నిజం చేయాలంటే యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ప్రభుత్వపు మొట్టమొదటి ప్రధాని మరియు రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఆ చారిత్రాత్మక ఘట్టానికి 82 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాము" అని తెలిపారు.నేతాజీ గారికి భారతరత్న పు-రస్కారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, చిట్టి మల్ల రఘు, ఆకారపు విశ్వనాథం, సుందర్ రెడ్డి, అరుణ్ కుమార్, వెంకటస్వామి, నరేష్, వెంకన్న, మాస్టర్ ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నిర్మూలనే ఇంటింటి సర్వే లక్ష్యం..

**- మండల వైద్యాధికారి సాయికుమార్**



పాలేరు ఆర్సీ, 21 అక్టోబర్ (తరంగాలు) : ఫైలేరియా వ్యాధి వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించేందుకు చేపట్టిన ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టీఏఎస్ - 1) మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలోని మైసమ్మ టెంపుల్ ఏరియాలో నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి నిలిచిపోయిందని శాస్త్రీయంగా నిర్ధారించడం జరిగిందని. తద్వారా ఫైలేరియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక కార్యక్రమాలు వైద్యారోగ్య శాఖనుంచి అమలు చేస్తున్నామని మండల వైద్యాధికారి సాయికుమార్ అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించిన సర్వే కార్యక్రమానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) పరిశీలకురాలు హారిక హాజరైనట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ఇది సాధారణంగా రాత్రి సమయాల్లో కుట్టే క్యూలెక్స్ దోమల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. దీని కారణంగా మన శరీరంలోని లింప్ నాళాలు దెబ్బతిని, కాళ్లు లేదా చేతులు వాపు రావడం, "ఎలిఫెంటియాసిస్" అని పిలవబడే తీవ్ర స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధిని దేశవ్యాప్తంగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం "ఫైలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం"ను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫైలేరియా వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే ను కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బంది నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే 20 సంవత్సరాలు పైబడిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి మొత్తం 58 ఇళ్లను నమూనా ప్రకారం పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమిక స్క్రీనింగ్‌లో పాజిటివ్‌గా తేలిన వ్యక్తుల నుండి రాత్రివేళ రక్త నమూనాలు సేకరించి, మైక్రోఫైలేరియా లార్వా ఉందో..? లేదో..? పరీక్షిస్తారని తెలిపారు. పాజిటివ్‌గా తేలిన వారు తగిన చికిత్స, ఫాలో-అప్ అందుకుంటారని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయికుమార్, డబ్ల్యూహెచ్వో పరిశీలకురాలు హారిక, సూపర్ వైజర్లు కొండలరావు, కిరణ్ కుమారు, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్కే ఫర్హత్ నాజ్, హెల్త్ అసిస్టెంట్ జీ రవిబాబు, ఏఎన్ఎం జీ ధనలక్ష్మి, ఆశాలు ఎన్ రజినీ కుమారి, కే మరియమ్మ, ఎన్ విజయకుమారి, కే రమాదేవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంట గిట్టుబాటు ధరకై 23 న ధర్నా కు తరలండి




కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ తో ఈనెల 23న మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్య కోరారు. కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న క్వింటాకు 3000,పత్తికి కి%శీ%టాకు 10000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా రైతాంగం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. మొక్కజొన్నల కొనుగోలు మార్క్ఫెడ్ ద్వారా జరిపించి దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని అన్నారు. తడిసిన పత్తి,ఇతర పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి కనీస మద్దతు ధరణి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత యాసింగి వరి రైతులకు క్వింటాల్కు 500 బోనస్ తీస్తానన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ నీటి మీద రాతలా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మొక్కజొన్నలపై దిగుమతి సుంఖాన్ని 11/ శాతం తగ్గించటం వల్ల భారత రైతాంగం మరింత అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై రైతాంగం దేశ ప్రజలు ఐక్యంగా ఉ ద్యమించాలని అన్నారు. అందులో భాగంగా ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు నిరసన కార్యక్రమానికి రైతాంగంపెద్ద ఎత్తున హాజరు కావాలని కట్టయ్య పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు బొమ్మగాని ఎల్లయ్య తో పాటు గా పెరుమాళ్ళ జానకి రాములు పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రమేష్ కు మాతృవియోగం..

- **రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన**
- **మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**
- **నివాళులర్పించిన కూసుమంచి మండల జర్నలిస్టులు**



పాలేరు ఆర్సీ, 21 అక్టోబర్ (తరంగాలు)
కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి భర్త,జర్నలిస్ట్ రమేష్ కు మాతృవియోగం జరిగింది. రమేష్ తల్లి కొండమ్మ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కూసుమంచి మండలం జర్నలిస్టు కమిటీ సభ్యులు కొండమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ ను ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

**రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ..**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ తల్లి కొండమ్మ మృతి విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆయన స-తీమణి విజయమ్మ హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి జక్కేపల్లి ఎస్సీ కాలనీకి వచ్చారు. కొండమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్, పడిశాల గోపి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు వడ్త్యా సైదులు, దాసరి వెంకన్న, నాయకులు చట్టు కనకయ్య, తంగేళ్ల లక్ష్మయ్య, కోడిరెక్క శివ, అలేటి ప్రసాద్, దార సత్యనారాయణ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఆర్సీ, 21అక్టోబర్, (తరంగాలు) : కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండలరావు అను వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది .ఇట్టి విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాల్ రావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించడం జరిగింది. మరణించిన కొండలరావు భార్య అయిన దేవల దుర్గకు ప్రభుత్వం ద్వారా మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వరరావు , ఏడిఏ కోకియా నాయక్, కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల నాయకులు చాట్ల పరుశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందునూరి ఏడుకొండలు, కందునూరి లక్ష్మీనారాయణ, ఏర్ల నరేష్, దేవల వెంకటస్వామి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం..

- అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- నేలపట్ల గ్రామ అభివృద్ధికి రూ.6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు
- ధర్మతండా గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్ల 95 లక్షలు మంజూరు
- పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి
- పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





పాలేరు ఆర్సీ, 21 అక్టోబర్ (తరంగాలు) : పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ.2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్రస్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు 3 కోట్ల రూ-పాయలతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో 34 లక్షల రూపాయలతో అంతర్గత సీసీరోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడీ భవనానికి 5 లక్షల రూపాయలు, తాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వసా-మని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి 46 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూనేలపట్ల గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు, ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకట్రామాపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు వయా ధర్మతండ బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామాలలో నిర్మించబోయే బీటీ రోడ్ల వల్ల రైతులకు రోడ్ కనెక్టివిటీతో పంట కొనుగోలు కేంద్రాలకు తరలింపునకు వెసులుబాటు కలుగుతుందని, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో ఇంజనీరింగ్ అధికారులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఇయాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆర్థిక సహాయం



కల్వకుర్తి, అక్టోబర్ 21, తరంగాలు ప్రతినిధి : మాడుగుల మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో బైకని తానయ్య కుమారుడు బైకని శేఖర్ హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్య కారణాల వల్ల చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్ తన జననీ ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబానికి అండగా ఉండి అధైర్య పడొద్దని ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేయడానికి తను ఉంటానని చంద్రయన్ పల్లి వెళ్లి జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబ సభ్యులకు5000 రూపాయలు ఆర్థికసాయం అందించడం జరిగింది. చనిపోయిన బైకని శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ వాస్తవులు, సుమన్ గౌడ్, బచ్చమోని మల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, మల్లేష్ గౌడ్, సత్యనారి, నాగేష్, కావాలి యాదయ్య, ఎండి జాంగిర్, సముద్రాల దుర్గయ్య, బైక్ నిమల్లేష్, ఎలుగులకొండల్, తానయ్య.. బైకున్ కృష్ణయ్య కలకొండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల కోసం పోలీసులు ప్రాణ త్యాగానికి వెనకాడరు

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు










వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొనియాడారు. హన్మకొండ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో సోమవారం పోలీస్ స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ ధోరణిలో సంఘ విద్రోహక శక్తులు హింసలకు పాల్పడుతున్నాయని.. ఇలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని చెప్పారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతున్నామన్నారు. పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనమని శాంతి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కృషి మర-ువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారద, వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించగా, అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పోలీస్ హెడ్క్వార్టర్ నుంచి మిషన్ ఆస్పత్రి వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్, పోలీస్ ఉన్నతాధికారులు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలోని శివ భక్తులందరికీ ప్రత్యేక ఆహ్వానం

- సమ్మక్క సారక్క గద్దెల బహుజన పూజారులు శివసత్తుల సేవా సమితి
- రాష్ట్ర కో కన్వీనర్ కొత్తపల్లి సరిత ఆధ్వర్యంలోఈ నెల 23న కమిటీ సమావేశం



పాలేరు ఆర్సీ, 21అక్టోబర్ (తరంగాలు) ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, కాకరవాయి గ్రామం, సమ్మక్క సారక్కల గద్దెల వద్ద బహుజన పూజారుల శివశత్తుల సేవాసమితి. రాష్ట్ర కమిటీ సమావేశం ఈనెల 23 గురువారం రోజున రాష్ట్ర కోకన్వీనర్ కొత్తపల్లి సరిత ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ రాష్ట్ర కమిటీ సమావేశం బహుజన పూజారుల శివసత్తుల, సమస్యలు, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు మరియు, రాష్ట్ర నూతన కమిటీ భవిష్యత్ కార్యాచరణ ఉద్దేశించి నిర్వహించబడుతుంది. కావున తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, మూలాలు అయినా శివసత్తులు బహుజన పూజారులు, సాధు సంతులు ,అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఇట్టి పిలుపు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు



బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి, బాబురావు మహారాజ్ పిలుపుమేరకు, ప్రతి ఒక్క శివశక్తి బండారి బలగంలో పుట్టిన ప్రతి ఒక్క శివశక్తి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా కొత్తపల్లి సరిత మాత శివశక్తి కోరినారు.

# జాతీయస్థాయి సెలెక్ట్ ఊరుకొండ పేట విద్యార్థి సోయల్ జాతీయస్థాయికి సెలెక్ట్

కల్వకుర్తి, అక్టోబర్ 21, తరంగాలు ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఎండి.సోయ-ల్ అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ అకాడమీలోఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వచ్చేనెల 4 ఉత్తర ప్రదేశ్ లో జరిగే షూటింగ్ బాల్ జాతీయ-స్థాయిలో ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోహెల్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాలని తన ఇంట్లో వాళ్లు ప్రోత్సహించడం వల్ల ఈరోజు జాతీయస్థాయికి ఎంపికయానని తన తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తానని. తన కుటుంబ సభ్యులు తనను ప్రోత్సహించిన ఆమేర్, ఇబ్రహీం, మరియు ఉపాధ్యాయులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.



# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







కల్వకుర్తి, అక్టోబర్ 21, తరంగాలు ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఘనమైన నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపీఎస్. నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ఐఏఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, సమాజ శ్రేయస్సు కోసం రాత్రి, పగలు తేడా లేకుండా నిర్విరామంగా, ఎంతో ధైర్య సాహసాలతో పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు స్మరించుకుంటూ "అమరుల స్తూపానికి" పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కేజీబీవీలో భోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : వర్ధన్నపేట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ మామునూరు శ్రీధర్ తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాల కుక్కు కం హెల్పర్ -03 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత 7 వ తరగతి చదివి ఉండాలని, మహిళలు 18 నుంచి 45 వయస్సు కలవారై ఉండాలన్నారు . అక్టోబర్ 25వ తేది వరకు దరఖాస్తులను వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో, ఇల్లంద, స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లో 9618513384 సంప్రదించాలన్నారు.

# అందరికి సంతోషాన్ని పంచడమే నిజమైన పండుగ

- డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : అందరికి సంతోషాన్ని పంచడమే నిజమైన పండుగ అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పిల్లలతో దీపావళి పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టపాసులు కాల్పించి అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాల్చు కోవడానికి టపాకాయలు ఇచ్చి వచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ చెడును పారద్రోలి మంచిని ఆహ్వానించే పండుగ దీపావళి అని ఈ పండుగ అంటే అందరికి ఎంతో సంతోషం అని టపాకాయలు కాల్చడం అంటే మరింత సంతోషం అని, దివ్యాంగ పిల్లలకు ఆ సంతోషానికి దూరం కాకూడదని ఇక్కడ ఇలా పండుగ జరిపి దీపావళి బాణాసంచాను అందించానని పండుగ అంటే మనం సంతోషంగా ఉండడం కాదని పదిమందిని సంతోష పెట్టడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుకాల ఆర్వికా రెడ్డి, సుచరిత, రాజేంద్ర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ స్టార్ లో కంటి వైద్య సేవలు ప్రారంభం



నర్సంపేట, అక్టోబర్ 21, తరంగాలు : నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కంటి వైద్య సేవలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మరియు రూరల్ ప్రాంత ప్రజలకు గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆప్తమాలజీ కంటి వైద్య యూనిట్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు వీటిలో భాగంగా కంటి ఆపరేషన్లు కంటిలో పొర, లైన్స్ లాంటి ఆపరేషన్లు కూడా చేయబడునని డయాబెటిక్ పేషెంట్లకు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ విద్య, కంటి వైద్య నిపుణులు నామాల అనిల్ గ్రీన్ స్టార్ ఆసుపత్రి డైరెక్టర్లు బీరం నాగిరెడ్డి శ్రీనివాస్ అనంతగిరి రవి గోనే యువరాజు పిఆర్ఓ రవి రెడ్డి తదితరులు ఉన్నారు.

# యాదవుల ఐక్యతను చాటాలి

## - ఆబోతు రాజు యాదవ్ పిలుపు

నర్సంపేట, అక్టోబర్ 21, తరంగాలు : నర్సంపేట పట్టణ మరియు రూరల్ మండల పరిధిలోగల పలు గ్రామాలలో ఉంటున్న ప్రతి ఒక్క యాదవ బిడ్డ యాదవుల ఐక్యత కోసం పాటుపడాలని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఆబోతు రాజు యాదవ్ మంగళవారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పత్రికకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ యాదవుల ఐక్యతతో మన ఆలోచనల సమ్మేళనంతో నర్సంపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యాదవుల అభివృద్ధికి మన సమాజ ఐక్యతకు తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి

- సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రాణత్యాగం
- ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి
- అమరవీరుడు పెరుగు రవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు




హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు : సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం అలుపెరగని కృషి చేస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివి, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అమరవీరుడు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ పెరుగు రవి విగ్రహానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి దేశానికి చేసిన సేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మన సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి వారు దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించి అపారమైన ధైర్యసాహసానికి నిదర్శనంగా నిలిచారు. అమరవీరులు చూపిన త్యాగమార్గం ప్రస్తుత పోలీసు సిబ్బందికి, యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి. ప్రభుత్వం ఎల్లప్పుడూ పోలీసు శాఖ సంక్షేమం కోసం కృషి చేస్తుంది. ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి అన్వర్ కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, చాందరాజు సంతోష్, మల్లాడి తిరుపతి రెడ్డి, వీరబోయిన రవి, బైరి సునీల్, లింగారెడ్డి, రవి, స్వర్ణలత, రావుల శ్రీకాంత్ తో హసన్పర్తి పోలీస్ స్టేషన్ సిఐ చేరాలు, ఎస్సై రవి, సిబ్బంది తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాప్ లో చోరీ

## - రూ.10 వేలతోపాటు 1,80,000 విలువగల కిరాణా షాపు అపహరణ



కేసముద్రం, మహబూబా బాద్ ప్రతినిధి, అక్టోబర్ 21, తరంగాలు కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ పరిధి లో "మా చాముండా" కిరాణా షాప్ నందు అక్టోబర్ 20 న గుర్తు తెలియని దొంగలు అర్ధ రాత్రి సుమారు 01:00 గంటలకు షాప్ తాళాలు పగులగొట్టి షాప్ లోకి ప్రవేశించి సిగరెట్ కాటన్ బాక్స్ లు,మరికొన్ని కిరాణాసామాన్లను,10 వేల రూపాయల చిల్లర నగదును దొంగాలించుకు పోయారని ,షాప్ లో ఉన్నసి సి టి వి కెమెరాలను కుడా ద్వంసం చేశారని పోయిన వాటి విలువ మొత్తం రూ. 1,80,000 ఉంటాయని షాప్ యజామని దేవాశి పెరాజారాం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్ ఐ కె. క్రాంతి కిరణ్ తెలియ జేసారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి




వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21,తరంగాలు : మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. వరంగల్ నగరంలో ఉర్సు దర్గా ప్రాంతం లోని ఆటో స్టాండ్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు బాధ్యున్నీ వెంటనే కఠినంగా శిక్షించాలని గంట రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీసీల ఆగ్రహానికి గురి కావాల్సివస్తుందని పోలీసులను అటు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదే ప్రాంతంలో ఇంతకు ముందు కూడా గుర్తు తెలియని వ్యక్తులు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తే నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరిగింది. మళ్ళీ ధ్వంసం చేయడం ఇదీ రెండో సారి, ఇప్పటికయినా సామాజిక విప్లవమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి పోలీస్ అధికారులు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందన్నారు. పదేపదే ఇలాంటి మహాత్ముల విగ్రహాలు కూల్చుతున్న అటు ప్రభుత్వం ఇటు పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించి బీసీల ఆగ్రహానికి గురయ్యే పరిస్థితిని కొనితెచ్చుకోవద్దని ఇప్పటికైనా తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులు,ప్రభుత్వాన్ని గంట రవికుమార్ కోరారు. మహాత్ముల విగ్రహాలు కూల్చడం పై కఠినంగా వ్యవహరించాలని ఇది మొదటి సారి కాదు రెండవసారి కావడం బాధాకరం ఇప్పటికైనా కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటి వాటికి చరమగీతం పాడలేరు పోలీసులు కాబట్టి ఈ విషయాన్ని చాలా సీరియస్గా తీసుకొని లోతుగా అధ్యయనం చేసి సీసీ కెమెరాలు నమోదైన దృశ్యాలను సుమోటోగా తీసుకొని తక్షణమే నిందితుడిని కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# మురికి కూపంగా నర్సంపేట పట్టణం

- వారానికి ఒకసారి మాత్రమే చెత్త బండి
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- మాజీ కౌన్సిలర్ మండిపాటు











నర్సంపేట, అక్టోబర్ 21, తరంగాలు నర్సంపేట పట్టణంలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటూ కాలనీలన్నీ మురికి కూపంగా మారుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఒకటవ వార్డులో గల పలు కాలనీలలో డ్రైనేజీ కాలువలు పూటికతీయక మురికితో నిండిపోయి ఎక్కడి నీరే అక్కడ నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోవడం లేదని రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నా కనీసం చూసేవారు దిక్కులేరని ఈ అపరిశుభ్రతతో దోమలు ఎక్కువై వార్డులోని ప్రజలు అనారోగ్యాలకు పాలవుతున్నారని అన్నారు వర్షానికి మట్టి రోడ్లన్నీ బురదమయం అయిపోయి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా కాలు వేస్తే కాలు తీయలేని పరిస్థితి నెలకొందని గత రెండు సంవత్సరాల నుండి కనీసం మొరం అయినా పోయండని నడవడానికి తగిన మరమ్మత్తులైన చేయండని మునిసిపల్ అధికారుల కు మొరపెట్టుకున్నా ఇప్పటివరకు స్పందన లేదని ఆవేదన చెందారు. ఇది మున్సిపల్ సిబ్బంది లోపమా లేక అధికారుల లోపమా అర్థం కావడం లేదని అన్నారు. ఒకరోజు తప్పించి ఒకరోజు రావాల్సిన చెత్త బండి వారానికి ఒకసారి వస్తే చెత్త ఎక్కడ పోయాలో మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాల న్నారు. డ్రైనేజీ కాలువ పక్కనే వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజై వాటర్ వదిలినప్పుడల్లా డ్రైనేజీ నీటిలో కలుషితమవు తున్నాయని మున్సిపల్ దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకు మరమ్మత్తులు జరగలేదన్నారు వార్డులో పలుచోట్ల వీధి దీపాలు కాలిపోయి గత కొన్ని నెలలు అవుతుందని ఇప్పటివరకు కొత్త వీధిలైట్లు అమర్చలేక రాత్రి సమయాలలో ఈ చెత్తాచెదారానికి పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు బయటికి రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా పట్టణంలోని ఒకటవ వార్డులో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది తొలగించి డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి ప్రతి గల్లీకి దోమల బెడద లేకుండా ఫాగింగ్ కొట్టించాలని విన్నవించారు.

# కాబోయే భార్యను పరిచయం చేసిన అల్లు శిరీష్



దీపావళి పండుగ టాలీవుడ్‌లో సరికొత్త వెలుగులు నింపింది. ఈ పండుగ వేళ అల్లు కుటుంబం నుంచి వచ్చిన ఓ ఫొటో సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అల్లు శిరీష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దిగిన ఈ ఫొటోలో ఓ ప్రత్యేకత అందరి దృష్టినీ ఆకర్షించింది. తన ప్రేమ, పెళ్లి విషయాల్లో గోప్యత పాటిస్తూ వస్తున్న అల్లు శిరీష్, తన కాబోయే భార్య నైనికను ఈ ఫొటో ద్వారా తొలిసారి అభిమానులకు పరిచయం చేశారు.

దీపావళి వేడుకల్లో భాగంగా అల్లు కుటుంబం అంతా ఒక్కచోట చేరి సందడి చేసింది. ఈ సందర్భంగా తీసిన ఫొటోలో అల్లు శిరీష్, నైనిక జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఫొటో బయటకు రావడంతో అల్లు అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఎంతో చూడముచ్చటగా ఉన్న ఈ కొత్త జంటను చూసి 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటివరకు సస్పెన్స్‌లో ఉన్న శిరీష్ కాబోయే భార్యను చూడటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

కొన్ని రోజుల క్రితమే శిరీష్ తన నిశ్చితార్థం విషయాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ వద్ద నైనిక చేతిని పట్టుకున్న ఫొటోను షేర్ చేస్తూ, "మా తాతయ్య అల్లు రామలింగయ్య గారి జయంతి సందర్భంగా నా జీవితంలోని ఓ ముఖ్యమైన విషయాన్ని పంచుకుంటున్నాను. నేను నైనికతో నిశ్చితార్థం జరుపుకున్నాను" అని ఎంతో ఎమోషనల్‌గా పోస్ట్ చేశారు.

పారిస్‌లో ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి నిశ్చితార్థం నిరాడంబరంగా జరిగినట్లు సమాచారం. నైనిక హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి అని తెలుస్తుండగా, ఆమెకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ కొత్త జంట ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

# రాజ్ నిడిమోరుతో సమంత దీపావళి వేడుకలు

## - సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్

టాలీవుడ్ నటి సమంత రూత్ ప్రభు, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల వీరిద్దరూ కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. తాజాగా రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి దిగిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాణసంచా కాలుస్తున్న ఫొటోలను సమంత తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ.. "నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది" అని వ్యాఖ్యానించారు. ఈ ఫొటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గతంలో రాజ్-డీకే దర్శకత్వంలో రూపొందిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లలో సమంత నటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఆమెకు రాజ్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి వీరిద్దరూ తరచుగా కలిసి కనిపిస్తుండటంతో డేటింగ్ వార్తలు





ఊపందుకున్నాయి. అయితే ఈ విషయంపై ఇరువురూ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు.

# గర్భవతిని అని చెప్పాను

## - రెజీనా కసాండ్రా

ప్రముఖ కథానాయిక రెజీనా కసాండ్రా తాను గర్భవతినంటూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే, ఇందులో ఎలాంటి నిజం లేదని,

కేవలం ఒక స్వీట్ తినాలన్న కోరికను తీర్చుకోవడానికి అలా అబద్ధం చెప్పాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు. ఇటీవల యాంకర్ శ్రీముఖి హోస్ట్ చేస్తున్న 'చెఫ్ మంత్ర' అనే షోలో పాల్గొన్న రెజీనా, తన ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఓ సరదా సంఘటనను పంచుకున్నారు. ఆహారం విషయంలో తాను చాలా జాగ్రత్తగా ఉంటానని, కానీ కొన్నిసార్లు తినాలన్న కోరికను అదుపు చేసుకోలేనని రెజీనా తెలిపారు. ఈ క్రమంలోనే బెంగళూరులో జరిగిన ఓ సంఘటనను గుర్తుచేసుకున్నారు. ఒకరోజు రాత్రి తనకు బెంగాలీ స్వీట్ అయిన "మిష్టి దోయ్" తినాలని తీవ్రంగా అనిపించిందని, దాని కోసం స్నేహితులతో కలిసి ఎన్నో దుకాణాలు తిరిగానని చెప్పారు. చివరకు ఒక



షాపులో అది దొరికినా, అప్పటికే దుకాణం మూసేసే సమయం కావడంతో సేల్స్ బాయ్ ఇవ్వలేనని చెప్పినట్లు వివరించారు. వెంటనే మరో ఆలోచన లేకుండా, "నేను ప్రెగ్నెంట్‌గా ఉన్నాను, ఈ స్వీట్ తినాలని చాలా కోరికగా ఉంది" అని షాపు సిబ్బందికి చెప్పానని రెజీనా తెలిపారు. దీంతో వాళ్లు జాలిపడి స్వీట్ ఇచ్చారని అన్నారు. "ఆ సమయంలో నాకు అంతగా తినాలనిపించింది. అందుకే అలా అబద్ధం చెప్పాల్సి వచ్చింది. నా స్నేహితులు కూడా నా పనికి ఆశ్చర్యపోయారు" అని రెజీనా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా, నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

'శివ మనసులో శృతి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా, ప్రస్తుతం 'అమ్మను-2' అనే సీక్వెల్ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నారు.

# విజయవాడ కుల ఘర్షణల్లో మా కుటుంబం తలకిందులైంది

## - హీరో రామ్ పోతినేని

విజయవాడలో 1988లో జరిగిన కుల ఘర్షణలు తమ కుటుంబంలో పెను మార్పులకు కారణమయ్యాయని హీరో రామ్ పోతినేని తెలిపారు. ఆ ఘర్షణల కారణంగా ఒక్క రాత్రిలో తమ కుంటుంబం సర్వం కోల్పోయిందని చెప్పారు. ఈ మేరకు జగపతి బాబు నిర్వహిస్తున్న టీవీ షో 'జయమ్ము నిశ్చయమ్మురా'లో పాల్గొన్న రామ్ పోతినేని తన జీవితంలో జరిగిన పలు ఆసక్తికర సంఘటనలను ప్రేక్షకులతో పంచుకున్నారు.

### హైదరాబాద్ లోనే పుట్టా..

మా తల్లిగారిది హైదరాబాద్ కావడంతో తాను పుట్టింది ఇక్కడేనని రామ్ చెప్పారు. తర్వాత తమ కుటుంబం విజయవాడ వెళ్లిందని వివరించారు. 1988లో విజయవాడలో కుల ఘర్షణలు జరిగాయని, ఆ ఘర్షణల్లో తమ కుటుంబం అప్పటివరకు సంపాదించిందంతా కోల్పోయిందని తెలిపారు. దీంతో తన తండ్రి కుటుంబాన్ని చెన్నైకి షిఫ్ట్ చేశారని చెప్పారు. చెన్నైలో తన తండ్రి మళ్లీ మొదటి నుంచి ప్రారంభించారని వివరించారు.

### బొమ్మల కోసమే ఓ గది..

విజయవాడలో ఉన్నప్పుడు తమ ఇంట్లో తన బొమ్మల కోసమే ప్రత్యేకంగా ఓ పెద్ద గది ఉండేదని, చెన్నైకి వెళ్లాక ఆ బొమ్మల గదిలో సగం కూడా లేని ఇంట్లో ఉ ఒడాల్సి వచ్చిందని రామ్ చెప్పారు. ఎంతో కష్టపడి జీవితంలో పైకి వచ్చాక మొత్తం కోల్పోవడం చాలా బాధాకరమని రామ్ పోతినేని చెప్పారు. అయినా తన తండ్రి నిరాశ చెందకుండా, ఒడిదుడుకులు ఎదుర్కొని కుటుంబాన్ని పైకి తీసుకొచ్చారని తెలిపారు. అందుకే తన తండ్రి అంటే తనకెంతో గౌరవమని పేర్కొన్నారు.

### స్టూడెంట్ అని చెబుతా..

విహారయాత్రలంటే తనకెంతో ఇష్టమని రామ్ పోతినేని చెప్పారు. ఏ కాస్త వీలు చిక్కినా సెల్ ఫోన్ ఆఫ్ చేసి మరీ టూర్లకు వెళుతుంటానని వివరించారు. కొత్త ప్రదేశాలకు వెళ్లినపుడు అక్కడి వారికి తాను విద్యార్థినని చెబుతానని, ఎక్కువ మందిని కలిసి మాట్లాడడం వల్ల చాలా విషయాలు తెలుస్తాయని అన్నారు. సినిమాల విషయానికి వస్తే.. దేవదాసు హిట్ అయ్యాక మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన సలహా ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని రామ్ చెప్పారు. ఎన్ని సినిమాలు చేసినా ప్రతీ సినిమాను మొదటి సినిమాగానే భావించి కష్టపడాలని చిరంజీవి తనకు సలహా ఇచ్చారని తెలిపారు.



# ఒకప్పుడు తిండికే కష్టం నా గతాన్ని ఎప్పటికీ మర్చిపోలేను

## - సమంత



స్టార్ హీరోయిన్ సమంత తన పాత రోజులను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం అగ్ర కథానాయికగా విలాసవంతమైన జీవితం గడుపుతున్నప్పటికీ, తాను వచ్చిన దారిని, పడిన కష్టాలను ఎప్పటికీ మరిచిపోలేనని స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తన కుటుంబం ఒకప్పుడు ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను పంచుకున్నారు. "నేను ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను. మా కుటుంబం పడిన కష్టాలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. ఒకానొక సమ-యంలో పూట గడవడానికే మేం చాలా ఇబ్బంది పడ్డాం. తినడానికి తిండి కూడా సరిగ్గా ఉండేది కాదు" అంటూ సమంత తన గతాన్ని గుర్తుచేసుకున్నారు. అలాంటి పరిస్థితుల నుంచి వచ్చిన తనకు, మొదటి సినిమాతోనే ఊహించని విజయం దక్కిందని తెలిపారు. తన తొలి చిత్రంతో రాత్రికి రాత్రే స్టార్‌గా మారిపోయానని, ఒక్కసారిగా వచ్చిన పేరు, డబ్బు, అభిమానుల చప్పట్లను చూసి మొదట్లో తికమకపడ్డానని ఆమె అన్నారు. "అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పును ఎలా స్వీకరించాలో నాకు అర్థం కాలేదు. కానీ, నేను ఎప్పుడూ పొంగిపోలేదు. ఎందుకంటే నేను సినిమాల్లోకి ఓ గొప్ప లక్ష్యంతో వచ్చాను. అదే నన్ను ముందుకు నడిపించింది. విజయాలు వచ్చినప్పుడు పొంగిపోకుండా, కష్టపడి పనిచేస్తేనే భవిష్యత్తు ఉంటుందని నమ్మి ముందుకు సాగాను" అని సమంత వివరించారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com